## సమయ పాలన పాటించండి

**అర్జీల పరిశీలనలో జాప్యం వద్దు- అధికారులకు కలెక్టర్ ఆదేశం**

**వికారాబాద్, జూలై 14, ప్రభాతవార్త :** ప్రజావాణి దరఖాస్తుల ను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా అధికారుల ను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారి నుండి ప్రజావాణిలో 126 దరఖాస్తుల ను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అధికారులు అందరు సమయ పాలన పాటించాలని, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తు ను పూర్తి స్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. బాధితుల సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించటానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్షచౌదరి, ఆర్డీఓ వాసుచంద్ర తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## ప్రజలకు నమ్మకం కలిగేలా పనిచేయండి

**అధికారులకు కలెక్టర్ మనుచౌదరి హితవు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 14, ప్రభాతవార్త :** కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియలు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. దీనిలో జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి ప్రజావాణిలో 96 దరఖాస్తులు, ఫిర్యాదులు, వినతులను స్వీకరించామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మనుచౌదరి మిగతా 3లో



# మా గోస వినరేం?



బైఠాయించి ఆందోళన చేస్తున్న విద్యార్థులు

**మరుగు దొడ్లు లేవ్..**

- తినే అన్నం, తాగే నీళ్లూ బాగుండవు
- మెనూ ఎప్పటికప్పుడు మార్చాలన్న నిబంధనలు పట్టించుకోరు
- ఇన్‌చార్జిలతో మొత్తుకుంటున్నా నిర్లక్ష్యమే..
- ఉన్నతాధికారుల విజిట్‌లో మానోళ్లు నొక్కేస్తున్నారు
- మా సమస్యలను ఎవరికి చెప్పుకోవాలి?
- గత్యంతరం లేక తరగతులు మాని రోడ్డెక్కాం
- తుర్కపల్లి గురుకుల విద్యార్థుల నిరసన
- రోడ్లపై బైఠాయించి ఆందోళన బాట

**శామీర్‌పేట, జూలై 14, ప్రభాతవార్త :** తుర్కపల్లిలోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల వెనకబడిన తరగతుల సంక్షేమ పాఠశాల, కళాశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు సోమవారం ఆందోళన చేపట్టారు. తరగతులు బహిష్కరించి ప్రాంగణం గేట్ ఎదుట బైఠాయించి తమన నిరసన తెలిపారు. అనంతరం రాజీవ్‌రహదారి మెయిన్ రోడ్డు వరకూ ర్యాలీగా తరలివెళ్లి అక్కడ కూడా ఆందోళన కొనసాగించారు. పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్‌ను మార్చాలని డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి బ్రాంచ్‌కి చెందిన గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థుల కోసం తుర్కపల్లి సమీపంలో ఏర్పాటు చేసి ప్రభుత్వం నడుపుతోంది. ఇక్కడ సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు చాలా కాలంగా మొత్తుకుంటున్నారు. స్నానం చేయటానికి బాత్‌రూమ్‌లు కూడా లేవని వాపోయారు. కొన్నింటికి తలుపులు సరిగ్గా లేవన్నారు. సుమారు 500మంది మంది విద్యార్థులు ఉన్నప్పటికీ తగినన్ని మరుగుదొడ్లు లేవని తెలిపారు. అపరిశుభ్రంగ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తినే అన్నం, కూడ సరిగ్గా ఉండదని, నెలకోసారి మార్చాల్సిన ఫుడ్ మెనూను కూడ మార్చటం లేదన్నారు. నీటి సమస్య తీవ్రంగా ఉందని, తాగే నీరు పరిశుభ్రంగా ఉండటంలేదన్నారు. నీటి సమస్యలు తీర్చాలని పలుసార్లు ఇన్‌చార్జిలకు పిర్యాదు చేసిన పట్టించుకోకపోగా, తమ పట్ల దురుసుగా వ్యవరిస్తున్నారని వాపోయారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తమకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇటీవల తమ పాఠశాలను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించగా ఆమెకు ఏ విషయమూ చెప్పవద్దని ఇన్‌చార్జిలు బెదిరించి భయపెట్టారని తెలిపారు. ఉన్నతాధికారులు వచ్చిన రోజు మాత్రం వాటర్ ట్యాంకర్ తెప్పించారని వివరించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎండి జహంగీర్‌లు విద్యార్థులకు మద్దతు తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాఠశాల ప్రాంగణానికి చేరుకుని విద్యార్థుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. అధికారుల దృష్టికి తీసువెళతామని నచ్చచెప్పటంతో విద్యార్థులు తమ నిరసనను విరమించారు. ఈ విషయంపై ప్రిన్సిపల్, ఉపాధ్యాయులతో, హాస్టల్ ఇన్‌చార్జిలతో వారు మాట్లాడి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు.



విద్యార్థులకు మద్దతు తెలుపుతున్న స్థానిక నేతలు



తరగతులు బహిష్కరించి నిరసన తెలపటానికి వెళుతున్న విద్యార్థులు



నిరుడు వర్షాకాలంలో కోటపల్లి ప్రాజెక్టుకు జలకళ దృశ్యం (ఫైల్)

- ఆధునికీకరణకు రూ.89.30 కోట్లు
- కాల్వలు, అలుగు, కట్ట మరమ్మతుకు నిధులు
- త్వరలో టెండర్లు రెండేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యం
- 20 గ్రామాల రైతులకు ప్రయోజనం

## కోటపల్లి ప్రాజెక్టుకి ఇక.. మహార్దశ

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఐదు దశాబ్దాల కోటపల్లి ప్రాజెక్టుకు ఎట్టకేలకు మహార్దశ పట్టనున్నది. నిధులు లేక నీరసించిన ఈ మధ్యతరహా ప్రాజెక్టు ఆధునికీకరణకు రూ.89.30 కోట్లు మంజూరు చేశారు. నీటిపారుదలశాఖ రూపొందించిన అంచనాల మేరకు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల ఆధునికీకరణలో భాగంగా ప్రభుత్వం నిధులు కేటాయించిందని అధికారులు తెలిపారు. త్వరలో టెండర్లు పిలిచేందుకు సిద్ధమవుతున్నారు. చాలాకాలంగా ప్రాజెక్టు మరమ్మతు చేపట్టాలని రైతులు చాలాసార్లు మొరపెట్టుకున్న విషయం తెలిసిందే. వికారాబాద్ జిల్లాలో ఇదే ఏకైక పెద్ద ప్రాజెక్టుగా గుర్తించారు. భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి అనువైన ప్రదేశం కానున్నందున మధ్యతరహా ప్రాజెక్టుల కిందనే రైతులు పంటలు వేస్తున్నారు. అంతేకాకుండా ఈ ప్రాంత రైతులు అధికంగా వర్షాధారిత పంటలే పండిస్తుంటారు. ధారూరు, పెద్దేముల్ మండలాల పరిధిలో కోటపల్లి ప్రాజెక్టుకు 1968లో శంకుస్థాపన చేసి 1972 పూర్తి చేశారు. అప్పట్లో ప్రాజెక్టు కింద 9200 ఎకరాలను స్థిరీకరించారు. ఇప్పటికీ ఆయకట్టు పెంచలేకపోయారు. అప్పటి ప్రతిపాదనల మేరకు 12 వేల ఎకరాలకు పెంచాలనుకున్నా క్రమంగా పాలకులు విస్మరించారు. ప్రాజెక్టు ఆధునికీకరణకూ దాదాపు 25 ఏండ్లుగా ప్రతిపాదనలు పంపడం, బడ్జెట్‌లో మొండి చేయి చూపడం పరిపాటిగా మారింది. గత యేడాది అధికారులు మరోసారి అంచనాలను రూపొందించగా సీఎం మిగతా 3లో



కాల్వలు శిథిలమైన దృశ్యం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న గ్రామస్థులు

## రూ.8 కోట్లతో బిటి రోడ్డు పనులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూలై 13 :** ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మధు రాపురం గ్రామంలో సోమవారం బీటీ రోడ్డు పనులు లాంఛనంగా ప్రారంభించారు. గ్రామ నాయకులు కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఈ రోడ్డు నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు పనులు ప్రారంభించినందుకు ఆయనకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ రైతు జక్కు మాధవరెడ్డి మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న గ్రామస్థుల కోరికను మన్నించి ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేక చొరవతో రోడ్డు పనులు చేపడుతుండడంతో ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి గ్రామస్థుల తరుఫున కృతజ్ఞతలు తెలిపారు. మాజీ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంద్రాతి బాలరాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ భార్గవ్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి తరహాలో పాంబండకు సోకు

**రామలింగేశ్వర దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా మారుస్తాం**

**అధిక నిధులు కేటాయింపు**

**వన మహోత్సవ కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ హామీ**

**కుల్కచర్ల, జులై 14, ప్రభాతవార్త :** ఎక్కడైతే భక్తుల సంఖ్య పెరుగుతుందో అక్కడ దేవాలయం అభివృద్ధి చెందుతుందని, రాముడు పాదుకలతో వచ్చి గుండాన్ని ఏర్పాటు చేసి దేవాలయాన్ని ప్రతిష్టించడం అదృష్టమని రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండలం పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రి కి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేసి వేదమంత్రోశ్చరణలతో ఆశీర్వచనం చేశారు. ఆలయ అర్చకులు మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే టి. రామ్మో హన్‌రెడ్డి లకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ, దేవాలయంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించి ముందుకు తీసుకెళ్తామని, గుడికి వచ్చే భక్తులకు ఆల య పరిసర ప్రాంతంలో అన్ని సౌకర్యాలు ఉంటేనే దేవాలయం అభివృద్ధి జరుగుతుందని అన్నారు. 5 మందితో ఆలయ గిరి ప్రదక్షిణ ప్రారంభమై నేడు 5 వేల మందితో గిరి ప్రదక్షిణ జరుగుతుందని కర్ణాటక రాష్ట్రం నుండి వేలాదిమంది భక్తులు ఆలయ దర్శనానికి వస్తున్నందున భక్తులందరూ ఆహ్లాదకరమైన వాతావరణంలో దేవుని దర్శనం చేసుకునే విధంగా అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రూ.1.20 కోట్లు సిజిఎఫ్ నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. డిపిఆర్ ని క్రాస్ చెక్ చేసుకుని మీరు కోరినవి అన్నింటిని దశలవారీగా మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. వన మహోత్సవంలో భాగంగా దేవాలయ ఆవరణలో మొక్కలు నాటి నీళ్ల పోశారు. ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మొక్కలు నాటి చెట్ల ను రక్షిస్తే చెట్లు మనల్ని రక్షిస్తాయని అన్నారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కల ను నాటాలన్నారు. 18 వేల కోట్ల మొక్కలు రాష్ట్రవ్యాప్తంగా నాటాలన్నది లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని 100 శాతం పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. అదనంగా చెట్లు పెంచితే అటవీ సంపద పెరిగి జంతువులకు మిగతా 3లో



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ



ఆయిల్ పాం మొక్కలు నాటుతున్న మంత్రి తుమ్మల తదితరులు

## రాష్ట్రానికి10 పామాయిల్ ఫ్యాక్టరీలు

**విడతలవారీ 20 లక్షల ఎకరాల సాగు విస్తరణ**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి**

**షాబాద్, జూలై 14, ప్రభాతవార్త :** ఆయిల్ పామ్ సాగులో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. రంగారెడ్డి షాబాద్ మండల పరిధిలోని పెదవేడు గ్రామంలో పీసరి అనితానరేందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మోగా ప్లాంటేషన్ కార్యక్రమంలో ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేంద ర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్యలతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మనదేశం ప్రతి సంవత్సరం వంద లక్షల మెట్రిక్ టన్నుల పామ్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటుందన్నారు. తద్వారా దేశ సంపద ఇతర దేశాలకు వెళ్తుందన్నారు. మన దేశానికి అవసమయ్యే పామాయిల్ తోటలను తెలంగాణలోనే సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఇప్పటికే మన రాష్ట్రంలో 3లక్షల ఎకరాల ఆయిల్ పామ్ సాగు అవుతుందని, విడతల వారిగా 20 లక్షల ఎకరాల సాగు పెంపునకు ప్రణాళికలు తయారు చేశామన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ చుట్టూ రిజినల్ రింగ్ రోడ్డు నిర్మించనున్నట్లు దాంతో చుట్టుపక్క ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గత నెలలో దావోస్ వెళ్లినప్పుడు ఆయిల్ పామ్ సీడ్ గార్డెన్ మిగతా 3లో

## సత్వర పరిష్కారానికి ప్రాధాన్యం

**ప్రజావాణిలో కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశం**

**రంగారెడ్డి అర్బన్, జూలై14, ప్రభాతవార్త:** ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్‌ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమానికి మొత్తం (152) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ- 130, ఇతర శాఖలకు - 22, మొత్తం 152 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్



కాలనీ రోడ్డును కబ్జా చేసి చెట్లను పెంచుతున్న దృశ్యం

## రోడ్డు కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 14, ప్రభాతవార్త :** తూంకుంటలోని ఓ వెంఛర్‌లో రోడ్డును చూపి ఆ తరువాత ఓ వ్యక్తి ఆ రోడ్డును కబ్జా చేసి బోరు వేసి చెట్లను పెంచుతున్నట్లు వెంటనే రోడ్డు కబ్జాను తొలగించటానికి తగు చర్యలు తీసుకోవాలని తూంకుంట కాలనీవాసులు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరికి ఫిర్యాదు చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని ఆ కాలనీవాసులు సొసైటీ సభ్యులు ప్రతినిధులు మిగతా 3లో

## ఇందిరమ్మ ఇళ్ల పనులకు శ్రీకారం



భూమిపూజలో పాల్గొన్న వజ్రేశ్‌యాదవ్, సుధీర్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జూలై 14, ప్రభాతవార్త:** నిరుపేదలకు ఇందిరమ్మ పథకం కింద రూ.5 లక్షలతో ఇంటి నిర్మా ణం చేసి అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మేడ్చల్ ఇంచార్జ్ టి. వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే మిగతా 3లో



ఘటాల ఊరేగింపులో పాల్గొన్న రాకేష్ తివారి తదితరులు

## జగదాంబ ఆలయంలో వైభవంగా బోనాల ఉత్సవాలు

**చార్మినార్, జూలై 14 ప్రభాతవార్త :** పాతబస్తీ సుల్తాన్‌షాహిలోని శ్రీ జగదాంబ ఆలయంలో అత్యంత వైభవంగా బోనాల జాతర ఉత్సవాలను నిర్వహించనున్నామని ఆలయం కమిటీ చైర్మన్ రాకేష్ తివారి తెలిపారు. పాతబస్తీలో ఆదివారం రాత్రి జరిగిన సామూహిక ఘటాల స్థాపన ఊరేగింపులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాకేష్ తివారి మాట్లాడుతూ మందిరంలో ఈ నెల 20 వ తేదీన అమ్మ వారికి అభిషేకం, పూజ, అమ్మ వారికి బోనం సమర్పణ, 21వ తేదీన అమ్మ వారి ఘటం ఊరేగింపు తదితర కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలియజేశారు.

## నేడు భాగ్యలక్ష్మీ అమ్మవారికి బంగారు బోనం సమర్పణ

**చార్మినార్, జూలై 14 ప్రభాతవార్త :** ఆషాఢ మాస బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా ఈ నెల 15వ తేదీ మంగళవారం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో అమ్మవారికి బంగారు బోనాన్ని సమర్పించనున్నట్లు శ్రీభాగ్యనగర్ మహంకాళి బోనాల జాతర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ జి.రాఘవేందర్ తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటలకు హరిబౌలిలోని శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి మందిరం నుంచి బయలు దేరి సప్త మాతృకలకు సప్త బంగారు బోనం సమర్పణలో భాగంగా 11 గంటలకు చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో అమ్మ వారికి బంగారు బోనాన్ని సమర్పించనున్నట్లు ఆయన తెలియజేశారు.

## మోతుకూరి రాంచందర్‌కు 'ఎక్సలెన్సి ఇన్ లీడర్‌షిప్ అవార్డు'



మోతుకూరి రాంచందర్‌కు అవార్డు ప్రదానం చేస్తున్న ప్రసన్న హరికృష్ణ

**సైఫాబాద్, జూలై 14 ప్రభాతవార్త:** తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ చేసిన విశేషమైన సేవలకు మైండ్ సపోర్ట్ హిప్నోసిస్ కౌన్సిలింగ్ సంస్థ 'ఎక్సలెన్సి ఇన్ లీడర్‌షిప్ అవార్డు'ను ప్రకటించింది. ఈ మేరకు సోమవారం నాడిక్కడ ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఆయనకు అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను చైతన్య పరుస్తూ స్వయం ఉపాధి కల్పిస్తున్న మైండ్ సపోర్ట్ సంస్థకు, సంస్థ డైరెక్టర్ శశికిరణ్‌కు తమ ప్రోత్సహం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. డాక్టర్ మోతుకూరి రాంచందర్ మాట్లాడుతూ మానసిక రుగ్మతలను తొలగించడంలో అందరుకలిసి కృషిచేయాలని, సమాజంలో మారుతున్న మానసిక అవసరాలకు అనుగుణంగా కొత్త ఆవిష్కరణలు చేయడం అత్యవసరమన్నారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవచూపాలి




డిప్యూటీ కమిషనర్ శశిరేఖను కలిసిన ఫ్రెండ్స్ కాలనీ సభ్యులు

**శేరిలింగంపల్లి, జూలై 14 ప్రభాతవార్త :** ఫ్రెండ్స్ కాలనీలోని సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవచూపాలని ఫ్రెండ్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు దుప్పెల్లి వెంకటేశం ముదిరాజ్ కోరారు. చందానగర్ సర్కిల్ డిప్యూటి కమిషనర్‌గా నూతనంగా పదవీబాధ్యతలు స్వీకరించిన శశిరేఖను కాలనీ అధ్యక్షులు వెంకటేశం ముదిరాజ్; ప్రధాన కార్యదర్శి డబ్బీరు నవీన్ పట్నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటి కమిషనర్‌ను సత్కరించిన అనంతరం ఫ్రెండ్స్ కాలనీలో నెలకున్న సమస్యలను వివరించారు. అందుకు డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించనట్లు కాలనీ అధ్యక్ష,కార్యదర్శులు తెలిపారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవాలంటే క్రమశిక్షణ అవసరం




మాట్లాడుతున్న ప్రొ. శ్రీనివాసమూర్తి

**చిక్కడపల్లి, జూలై 14 ప్రభాతవార్త:** విద్యార్థులు లక్షాన్ని చేరుకోవాలంటే క్రమశిక్షణతో పాటు నిరంతర అధ్యయనం అవసరం అని ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్(ఐపీఈ) డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాసమూర్తి అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి డా.బి.ఆర్. అంబేద్కర్ అటానమస్ కళాశాలలో మొదటి సంవత్సరం డిగ్రీలో చేరిన విద్యార్థులకు "ఓరియెంటేషన్" అంశంపై అవగాహనా సదస్సు జెరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొ. శ్రీనివాసమూర్తి హాజరై ప్రసంగించారు. విద్యార్థినీ విద్యార్థులు ఫ్యాకల్టీ, మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉపయోగించుకొని విద్యార్థులు తమ లక్షాన్ని చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ పీవీ. రమణకుమారు, సీఈవో ప్రొఫెసర్ లింబాద్రి, డైరెక్టర్ ఇవాల్యూయేషన్ ప్రొఫెసర్ యదగిరి, డైరెక్టర్ ప్రొ. విష్ణుప్రియ, ప్రిన్సిపాల్ డాక్టర్ మట్ట శేఖర్ పాల్గొని విద్యాదులను ఉద్దేశించి ప్రసంగించారు. 1973 సంవత్సరంలో మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి ఎంతో దూరదృష్టితో బడుగు, బలహీన వర్గాల కోసం అప్పటి భరత రాష్ట్రపతి వి. వి.గిరి చేతుల మీదగా ప్రారంభమైన చిన్న సంస్థ అంచెల్లంచలుగా వివిధ కోర్సులతో పాటు ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి యూనిట్లతో ఏ విధంగా అభివృద్ధి చేరుకున్నదో వివరించారు. ఇక్కడ విద్యాభ్యాసం చేసిన విద్యార్థులలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పబ్లిక్ సర్వీస్ కమిసన్ చైర్మన్ బుర్ర వెంకటేశం వంటి ప్రముఖులు గొప్పగా చదివి ఎదిగారని తెలిపారు.

## కోట శ్రీనివాసరావు మృతికి టిడిపి నేతల సంతాపం

**ముషీరాబాద్, జూలై 14, ప్రభాతవార్త:** కోట శ్రీనివాసరావు మృతి పట్ల తెలంగాణ టీడీపీ నేతలు సంతాపం తెలిపారు. ఈమేరకు టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఒక ప్రకటన విడుదల చేస్తూ కోట శ్రీనివాసరావు మృతి చలనచిత్ర రంగానికి తీరని లోటని అన్నారు. నాలుగు దశాబ్దాల పాటు తెలుగు చలనచిత్ర పరిశ్రమలో దాదాపు 750కి పైగా సినిమాలలో నటించి, విలక్షణ నటుడిగా తనదంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారని గుర్తుచేశారు. అదేవిధంగా సోమవారం తెల్లవారుఝామున సీనియర్ సినీనటి బి.సరోజ మృతి చెందటం విచారకరమన్నారు. తెలుగు, కన్నడ, తమిళ భాషలలో దాదాపు 200 పైగా చిత్రాలలో నటించిన ఆమె తెలుగులో ఎన్టీఆర్‌తో అనేక సినిమాల్లో నటించారని గుర్తుచేశారు. ఒకేసారి తెలుగుచలన చిత్ర నటులు ఇద్దరిని కోల్పోవటం బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు టిడిపి తరపున ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నామన్నారు.

# 17 నుంచి "ఎఐ భారత్ మహోత్సవం"




పోస్టర్ ఆవిష్కరిస్తున్న మహేష్‌కుమార్, రాజన్, శిరీష, రఘు, అభినవ్ తదితరులు

**హైదరాబాద్, జూలై 14, ప్రభాతవార్త:** దేశంలో శరవేగంగా విస్తరిస్తున్న ఎఐ టెక్నాలజీ పట్ల యువతలో అవగాహన కలిగించేందుకు హైదరాబాద్‌లో ఈనెల 17 నుంచి మూడు రోజులపాటు ఎఐ భారత్ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు సమావేశాల చైర్మన్ డాక్టర్ సివి మహేష్ కుమార్ తెలిపారు. 17వ తేదీ కేంద్రీయ హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో, 18న డ్రాప్‌అవుట్ స్టార్టప్ కేంద్రం గచ్చిబౌలిలో, 19న మేడ్చల్ సిఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఎఐ భారత్ మహోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన వివరించారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయా వివరాలు వెల్లడించారు. ఆధునిక భారతావనికి ఎఐ టెక్నాలజీ ఒక ఆయువు పట్టు అని, భవిష్యత్‌లో ఎఐ టెక్నాలజీ అన్ని రంగాలకు వ్యాపిస్తుందన్నారు. ఈ మూడు రోజుల సదస్సులో ప్రముఖులు చాలా మంది పాల్గొని ఎఐ అద్భుతాల గురించి వివరిస్తారని ఆయన చెప్పారు. డిఆర్డివో పూర్వ చైర్మన్ డా. జి. సతీష్ రెడ్డి, సిబిఐ పూర్వ జాయింట్ డైరెక్టర్ జె.డి.లక్ష్మీనారాయణ, ఫ్యూచురా ఎండి డెరిక్‌జోన్, భారత మహిళా టీమ్ క్రికెటర్ అనుషారెడ్డి పాల్గొననున్నారు. త్వరలో కర్నూలు, తిరుపతి, విశాఖ పట్నంలో ఈఉత్సవాలు నిర్వహిస్తామని, దుబాయ్‌లో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తామని డాక్టర్ సివి మహేష్ కుమార్ వివరించారు.

పెంటాగ్రామ్ చైర్మన్ శాస్త్రవేత్త డా ఇ.జి.రాజన్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఎఐ టెక్నాలజీ ఏ విధంగా ఉపయు క్తంకానున్నదో అవగాహన కలిగించడమే లక్ష్యంగా ఈ సమావేశాలు జరుగుతాయని చెప్పారు. ఆగస్టు 15న మధ్యాహ్నం 12 గంటలకు జోష్ పేరిట ప్రతిఒక్కరు వారి వారి స్థానాల్లో లేచి నిలబడి జాతీయ గీతం ఆలపించాలనే లక్ష్యంతో ఈ ఎఐ సమావేశాల్లో యువతను జాగృతం చేయనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎఐ భారత్ ఉత్సవాల లోగోను, జోష్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ శిరీష, రఘు బొడ్డు, అభినవ్ చామకూర, కనుప్రియ, ఎ.ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న కోలేటి దామోదర్‌గుప్త తదితరులు

## శతాధిక రచయిత కొవ్వలి లక్ష్మీనరసింహారావు

**-పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త**

**చిక్కడపల్లి, జూలై 14 ప్రభాతవార్త:** తెలుగు సాహిత్యంలో వేయి పైగా రచనలు చేసిన వారు ఒక్క క్రొవ్వలి లక్ష్మీ ్మ నరసింహ రావు మాత్రమే అని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వాహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా కొవ్వలి లక్ష్మీ ్మనరసింహ రావు యాది లో పేరిట సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కోలేటి దామోదర్ గుప్త మాట్లాడుతూ తెలుగు నవలా కథా సాహిత్యం లో తొలి రోజుల్లో క్రొవ్వలి అపరాధ పరిశోధక కథలను రాసి తనే ప్రచురణ చేసి అతి తక్కువ ధరకు అమ్మే వారు అని తెలిపారు. మధ్యతరగతి స్త్రీలకు పుస్తకాలు చదవడం నేర్పిన గొప్ప రచయిత కొవ్వలి లక్ష్మీ ్మనరసింహరావు అని, వారికి ఆమోదకరంగా ఉండే విధంగా రచనలు చేసి, చదివించిన వారిలో ప్రథముడు అని అన్నారు. బస్తీ బుల్లోడు, నీవే నా భార్య, వేగబాండ్ ప్రిన్స్, కరోడా, నీలో నేనునాలో నీవు, రౌడీ రంగన్న, హలో సార్, ఇడియట్, ఛాలెంజ్, సవాల్, ఫైలా పచ్చీస్, లవ్ మేకింగ్, బడా చోర్, కిడ్నాప్, చస్తావ్ పారిపో, సీక్రెట్ లవర్, డార్లింగ్ డాలీ వంటివి ఎన్నో నవలలు రాశారన్నారు. ఆయన తెలుగు సాహిత్యం వ్యాప్తి కి ప్రజల్లో పనాశక్తి పెంచేందుకు విశేష కృషి చేసిన సాహితీ భీష్ముడు అని చెప్పారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో జర్నలిస్ట్ జయ సూర్య, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ గాయని సీత పాల్గొన్నారు.

## గ్రామీణ బ్యాంకులను ప్రైవేటీకరణ చేయవద్దు

**ఎఐఆర్ఆర్‌బిఈఎ సెక్రటరీ జనరల్ వెంకటేశ్వరరెడ్డి**

**చిక్కడపల్లి జూలై 14 ప్రభాతవార్త:** గ్రామీణ బ్యాంకులను ప్రైవేటీకరణ చేయవద్దని ఆలిండియా రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఆర్ ఆర్‌బిఈఏ) సెక్రటరీ జనరల్ ఎస్. వెంకటేశ్వర రెడ్డి అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పెన్షనర్ల సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్. వెంకటేశ్వర రెడ్డి హాజరై మాట్లాడారు. గ్రామీణ బ్యాంకులో గ్రామీణ ప్రాంతంలో విశిష్ట సేవలు అందిస్తున్నాయని, ప్రగతికరణ చేయడంతో గ్రామీణ ప్రాంతంలో ప్రజలు రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. 1975లో గ్రామీణ బ్యాంక్ స్థాపించడం జరిగిందని, అప్పుడు కనీసం సర్వీసు రూల్స్ కూడా లేవని తెలిపారు, దీనికోసం ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడ్డదని గుర్తు చేశారు. నేడున్న సదుపాయాల కోసం ఎన్నో పోరాటాలు త్యాగాలు చేయాల్సిన వచ్చిందన్నారు. గ్రామీణ బ్యాంకులను ముమ్మాటిగా ప్రకటికరణ చేయరాదని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టి జి బి ఆర్ ఎస్ ఏ ప్రధాన కార్యదర్శి డి.కె.గోపాల్ రావు, ఏపీజీవీబీఏ జనరల్ సెక్రటరీకె వెంకట్ రెడ్డి లు నివేదిక అందించారు. ఏపీ టి ఆర్ ఆర్ బి ఈ అధ్యక్షుడు. బి.రవికాంత్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలోఎన్ ఎఫ్ ఆర్ ఆర్ బి ఎస్‌మాజీ ప్రధాన కార్యదర్శి గణపతి హెగ్డేటి జి బి ఆర్ ఎ అధ్యక్షుడు బి.రాజారావు, ఏపీజీవీబీ పిఏఅధ్యక్షుడు కట్టా ప్రసాద్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జిఎం చంద్రశేఖర్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని మహిళ మృతి

**సికింద్రాబాద్, జూలై 14 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 35 సంవత్సరాల గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జూన్ 28న గాంధీ ఆస్పత్రి వెనకాల గల సల్ఫ్ హాస్పిటల్ లేన్‌లో రాత్రి పదకొండు గంటల సమయంలో గుర్తు తెలియని మహిళ సృహతప్పి పడి ఉండగా చిలకలగూడ మహిళా హోంగార్డు జె. అన్నపూర్ణ ఇన్‌స్పెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు గాంధీ ఆస్పత్రిలో చేర్చారు. కాగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి తుది శ్వాస విడిచింది. మృతురాలి ఒంటిపై ఆకుపచ్చ, నీలిరంగు షర్ట్, సాధారణ వస్త్రం కట్టుకొని ఉంది. మృతిరాలికి చెందిన వారు ఎవరైనా ఉంటే చిలకలగూడ పోలీసులను సంప్రదించాలని కోరారు.



రబ్బర్ స్పీడ్‌బ్రేకర్స్‌ను పరిశీలిస్తున్న పాశం సాయికృష్ణయాదవ్

## కేంద్ర మంత్రి నిధులతో 'రబ్బర్ స్పీడ్‌బ్రేకర్స్' ఏర్పాటు

**చిక్కడపల్లి, జూలై 14 ప్రభాతవార్త:** అడిక్‌మెట్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో స్థానిక బిజెపి నేత సిహెచ్.విశ్వనాథ్‌శాస్త్రి చేసిన సిఫార్సు మేరకు కేంద్ర బొగ్గుగనుల శాఖమంత్రి జి.కిషన్‌రెడ్డి 'రబ్బర్ స్పీడ్ బ్రేకర్స్' నిర్మాణం కోసం నిధులను మంజూరు చేసి యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయడం జరిగిందని బిజెపి డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ వివరించారు. సోమవారం డివిజన్‌లోని రబ్బర్ స్పీడ్‌బ్రేకర్స్ ఏర్పాటు చేస్తున్న నాగమయ్య కుంట, బయోలాజికల్ ఈ లిమిటెడ్ రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. వీటి ఏర్పాటు చేయడం వల్ల కొత్తమేరకు రోడ్డు ప్రమాదాలను నివారించడంతో పాటు వాహనాల వేగాన్ని తగ్గించినట్లవుతుందని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.రాజ్‌కుమార్, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలి

**-డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్ సుమన్**

**చిక్కడపల్లి, జూలై 14 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్ ఆర్.సుమన్ అన్నారు. సోమవారం అశోక్‌నగర్‌లో గీతాంజలి ఉన్నత పాఠశాలలో ఆర్థిక సంవత్సరానికి నూతన విద్యార్థి నాయక బృంద ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల స్వాగతనృత్యం అందరిని అలరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్.సుమన్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడంతో పాటు సామాజిక దృక్పదం కలిగించే విధంగా సాహిత్య, సాంస్కృతిక రంగాలతో పాటు పర్యావరణ అంశాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బ్యాడ్జీలు అందించారు.

## తీన్మార్ మల్లన్నకు వైప్లస్ కేటగిరి భద్రత కల్పించాలి

**హైదరాబాద్, జూలై 14, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ప్రభుత్వం తక్షణమే వై ప్లస్ కేటగిరి భద్రత కల్పించాలని పలు మున్నూరు కాపు సంఘాలు డిమాండ్ చేసాయి. సోమవారం సోమాజిగూడలో ప్రెస్‌క్లబ్‌లో అత్యవసర సమావేశం నిర్వహించిన అనంతరం ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై ఎమ్మెల్సీ కవితకు చెందిన జాగృతి కార్యకర్తలు హత్యాయత్నం చేశారని గన్మెన్ ఉండడం వల్లే రక్షించబడడం జరిగిందని తెలిపారు. ఒక మామూలు సామెత వాడినందుకు మసిపూసి మారేడు కాయ చేసి విధ్వంసం అరాచకం సృష్టించి బీసీలను బయోత్పాతం గురిచేయాలన్న కుట్రతోనే తీన్మార్ మల్లన్న పై దాడి జరిగిందని ఆరోపించారు. అగ్రకుల ఆధిపత్య అహంకార వైఖరికి ఇది నిదర్శనమని ఇటువంటి అహంకారపూరితమైన దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. దాడి చేసిన వారిపై తక్షణమే కఠినమైన చర్యలు తీసుకోవాలని జాగృతి సంస్థ ముసుగులో అసాంఘిక శక్తులను పెంచి పోషిస్తున్నందున ఆసంస్థను నిషేధించాలని కోరారు. అలాగే కవితపై మండలి లో అనర్హత వేటు వేయాలని కోరారు. గతంలో ధర్మపురి అరవింద్ పై దాడి చేయించిన కవిత ఇది రెండోసారి మున్నూరు కాపులపై దాడి చేయించడం అని ఇకముందు ఓటుతో సమాధానం చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో చామకూర రాజు, ఉగ్గే శ్రీనివాస్ పటేల్, పర్వతం, వెంకటేశ్వర్లు, పెంటయ్య, బాల శ్రీనివాస్, రేలారే గంగా, కొండపల్లి రజిత, ఎడ్ల రవి, పిఎల్ ఎన్ పటేల్, ఎర్రం సంజీవ్, ఆకుల సురేష్, కే ప్రకాష్, కరుణాకర్, శ్రీనివాస్ మహేందర్, మల్లేశం, రాములు, శ్రీనివాస్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న మున్నూరుకాపు సంఘాల నాయకులు

# బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి

**-మాజీ డిజిపి పూర్ణచందర్‌రావు**

**హైదరాబాద్, జూలై 14, ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల్లో బీసీలకు రక్షణ లేకుండా పోతుందని ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని బిఎస్పీపార్టీ జాతీయ కో ఆర్డినేటర్, విశ్రాంత డిజిపి డా. జుజ్జవరపు పూర్ణ చంద్రరావు అన్నారు. ఈమేరకు సోమవారం తీన్మార్ మల్లన్నపై జరిగిన దాడిలో భాగంగా సోమాజిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిసి సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి పూర్ణచందర్‌రావు, మాజీ చీఫ్ జస్టిస్ చంద్రకుమార్, జాజుల శ్రీనివాస్ గౌడ్, విజెఆర్ నారోగోని తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అనుచరులు ఎమ్మెల్సీ తీన్మాన్ మల్లన్న, ఆయన కార్యాలయం దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. బిసిలకు రాజ్యాధికారం, అసెంబ్లీలో ఎమ్మెల్యేల సీట్లు పెరిగితే తప్పా...బీసీలపై దాడులు ఆగవన్నారు. లక్ష రెండు వేలమంది ఉన్న వెలమలకు 13 మంది ఎమ్మెల్యేలు ఉంటే.. రెండు కోట్లకు పైగా ఉన్న బీసీలకు 19 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారన్నారు. పొరుగు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు కూడా బీసీల రక్షణ చట్టం తెస్తానని చెప్పి తాత్సారం చేస్తున్నారని బీసీ సంరక్షణ చట్టం తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆ చట్టం రావాలంటే అసెంబ్లీలో బీసీ ఎమ్మెల్యేల సంఖ్య పెరిగినప్పుడు సాధ్యమైతుందని పేర్కొన్నారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితది ప్రైవేట్ జాగృతి అని ఆ ప్రైవేట్ వ్యక్తులతో బిసిలపై దాడికి ఉసిగొలుపుతుందన్నారు. తనపైనా రెండుకేసులు పెట్టించిందన్నారు. తన మనోభావాలు దెబ్బతింటే రాజ్యాంగబద్ధంగా పోవాలే తప్పా భౌతికంగా దాడులు చేసే హక్కు ఎవరికీ లేదన్నారు. బిసిలు సంఘాలుగా విడిపోయినా సమస్యపై ఏకతాటిపైకి వస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి స్టూడెంట్స్ కిరణ్, సమ్మయ్య, జయంతి, సాంబశివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




అభివాదం చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్, విజెఆర్ నారగోని, సూర్యారావు, పూర్ణచందర్‌రావు, తదితరులు




ప్రజావినతులను స్వీకరిస్తున్న జోనల్ కమిషనర్ హేమంత్, అధికారులు

## వెస్ట్‌జోన్‌లో ప్రజావాణికి వినతుల వెల్లువ

**శేరిలింగంపల్లి, జూలై 14 ప్రభాతవార్త :** ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన పనిచేసేందుకు అధికార యంత్రాంగం సిద్దంగా ఉందని శేరిలింగంపల్లి వెస్ట్‌జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖడే అన్నారు. శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ వ్యాప్తంగా జరిగిన ప్రజావాణికి ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తాయి. జోనల్ కార్యాలయంతో పాటు శేరిలింగంపల్లి, చందానగర్, యూసుఫ్‌గూడ, పటాన్‌చెరు సర్కిళ్లలో అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కాగా మొత్తం 19 వినతులు అధికారులకు అందాయి. ఇందులో జోనల్ కార్యాలయంలో 4, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 7, యూసుఫ్‌గూడ సర్కిల్ కార్యాలయంలో 3, చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 5 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ విభాగాలకు సంబందించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా వెస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే మాట్లాడుతూ. ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ద ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ అధికారులకు సూచించారు. ప్రజావాణిలో జోనల్ కమిషనర్‌తో పాటు ఆయావిభాగాల అధికారులు, ఆయా సర్కిళ్ల కమిషనర్లు పాల్గొన్నారు.

## నవరస భరితం శాస్త్రీయ నృత్యాలు

**నాంపల్లి, జూలై 14 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో నృత్యభారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్యాన్సెస్ సంగారెడ్డి ఆధ్వర్యంలో నృత్య ఆరంగం పేరిట జాతీయస్థాయి కళాకారులచే ప్రదర్శింపబడిన శాస్త్రీయనృత్యాలు నవరసభరితంగా సాగాయి. కోల్‌కత్తాకు చెందిన భరతనాట్య కళాకారు రాహుల్‌సిన్హా, శుభేచ్ఛ భట్టాచార్య; మణిపూరి నృత్యరీతులను ప్రతీక కర్మాకర్ మొట్టమొదటిసారిగా అద్భుతంగా ప్రదర్శించారు. ఈ నృత్యఆరంగంలో సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ, త్రైలోక్య ఆర్ట్స్ అసోసియేషన్, మంత మ్యూజిక్ అండ్ డాన్స్ ఆకాడమీల నృత్య విద్యార్థినులు తమ ప్రదర్శనలతో ప్రతిభ చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి, గౌరవ అతిథులు ప్రిన్సిపాల్ కృషానిధి, సామాజిక కార్యకర్త డా. కూన వేణుగోపాలకృష్ణ, అధ్యాపకులు జగదీశ్వర్, కూచిపూడి నృత్యకారిణి ఇందిరా పరాశరం, నృత్యభారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డాన్సెస్ గౌరవాధ్యక్షుడు డా. తల్వార్ మల్లేశం తదితరులతో కలిసి ఆయా ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారిణులను ఘనంగా సన్మానించి అభినందించారు.

## బోనాల నిధులు దుర్వినియోగం

**పట్టించుకోని దేవాదాయశాఖ**

**తార్నాక, జూలై 14 ప్రభాతవార్త :** లాలాపేట రహదారిపై ఉన్న శ్రీ నల్ల పోచమ్మ దేవాలయాన్ని దేవాదాయ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఏక పక్షంగా పనిచేస్తున్నారని కుమ్మరి ఆంజనేయులు ఆరోపించారు. దేవాదాయ కమీషనర్‌కు ఈ సమస్యపై ఫిర్యాదు చేసినా వారు తమను పట్టించుకోవడంలేదన్నారు. ఎండోమెంట్ శాఖ పరిధిలో ట్రిబ్యునల్ నందు ఈ ఆలయం పై కేసు నడుస్తున్న సందర్భంగా ఎండోమెంట్ అధికారులు బోనాల పండుగకు ఇచ్చే చెక్కును ఏ పద్ధతిపై జారీ చేస్తున్నారని ప్రశ్నించారు. కుటుంబంలో ఉన్న అందరు సభ్యులు నిర్వహించుకునే విధంగా అనుమతి ఇవ్వకుండా కేవలం ఒక వ్యక్తి నిర్వహించే విధంగా అధికారులు వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక వ్యక్తి స్వార్థం కోసం దేవాలయాన్ని ఇలా చేయడం పై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోనాల ఖర్చులకోసం ఇస్తున్న ఒక లక్ష 25 వేల చెక్కు దుర్వినియోగం అవుతుందని ఆరోపించారు. ఎండోమెంట్ అధికారులు అక్రమాలకు పాల్పడుతూ దేవాలయాలలో వాస్తవాలను తెలుసుకోకుండా చెక్కులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఇతర అధికారులు ఆలయాల నిర్వహణలో తమకు అన్యాయం చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మరొకరి తీవ్ర గాయాలు..**

**దుండిగల్, జూలై 14, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి చనిపోగా, మరొకరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దోమడుగు గ్రామం, గుమ్మడిదల మండలం, సంగారెడ్డి జిల్లాకు చెందిన టి.లావణ్య, రాజుగౌడ్(30) భార్యభర్తలు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మంగళవారం రాజుగౌడ్ అతని స్నేహితుడు పోచయ్యతో కలిసి షాపింగ్ కోసం సికింద్రాబాద్ వెళ్లారు. వారు ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో సారెగూడెం నుండి దుండిగల్ వైపు మోటార్ సైకిల్ నెంబర్ టిఎస్15 ఎఫ్ఎం2796పై వస్తున్నారు. అదే సమయంలో సారెగూడెంలోని భారత్ పెట్రోల్ బంక్ దగ్గరకు చేరుకున్నప్పుడు హెచ్ఆర్26 బిసి 7830 నంబర్ గల కారు డ్రైవర్ అతివేగంగా వచ్చి రాజుగౌడ్ డ్రైవ్ చేస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో రాజుగౌడ్ అక్కడికక్కడే మృతి చెందగా, పోచయ్య తీవ్రంగా గాయపడ్డాడు. పోచయ్యను చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. లావణ్య ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

**బెట్టింగ్ భూతానికి మరో ప్రాణం బలి..**

## ఉరేసుకుని విద్యార్థి ఆత్మహత్య

**దుండిగల్, జూలై 14, ప్రభాతవార్త :**

బెట్టింగ్ భూతానికి మరో ప్రాణం బలైంది. బెట్టింగ్ యాప్‌లో డబ్బు పోగొట్టుకున్న ఓ విద్యార్థి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. యువకుల జీవితాలను నాశనం చేస్తున్న బెట్టింగ్ భూతం చాలా మంది యువకులు చదువుతున్న సమయంలోనే సులువుగా డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో ఆర్థికంగా నష్టపోయి చాలా మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని దురాశతో కొందరు ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్‌లను ఆడుతూ ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా నిండు జీవితాలను కోల్పోయి, తల్లిదండ్రులకు కడుపుకోత మిగుల్చుతున్నారు. కాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామానికి చెందిన తోటపల్లి తిరుపతి కుమారుడు టి.రమకాంత్ (20) దుండిగల్‌లోని బహదూర్‌పల్లిలో ఉంటూ మల్లారెడ్డి విశ్వవిద్యాలయంలో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. నెల క్రితం బెట్టింగ్ యాప్ కారణంగా అప్పులు ఉన్నాయని తండ్రికి తెలియజేశాడు. తండ్రి జ్ఞానేశ్వర్‌కు రూ.34,000 చెల్లించాడు. కానీ జ్ఞానేశ్వర్ వడ్డీ చెల్లించాలని అడిగాడు. డబ్బుల్లు ఇవ్వలేదని రమకాంత్ స్నేహితుడి ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్ తీసుకున్నారు. సోమవారం రమకాంత్ తన తండ్రికి ఉదయం 8 గంటలకు ఫోన్ చేసి డబ్బు కోసం తనను వేధిస్తున్నారని చెప్పాడు. ఉదయం 10:30గంటలకు బెడ్‌షీట్‌తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తోటి విద్యార్థులు రమకాంత్ తండ్రికి సమాచారం ఇచ్చారు. చికిత్స నిమిత్తం బహదూర్‌పల్లిలోని ఎస్.వి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఆర్టీసీ బస్సు కింద పడి విద్యార్థిని మృతి

జగద్గిరిగుట్ట, జూలై 14, ప్రభాతవార్త

ఆర్టీసీ బస్సు టైర్ల కింద పడి శ్రీజ (16) అనే విద్యార్థిని మృతి చెందిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగద్గిరిగుట్ట నుండి కూకట్పల్లిలోని ఎస్సార్ శ్రీ గాయత్రీ కాలేజీకి వెళ్లే క్రమంలో రద్దీగా ఉన్న బస్సు శ్రీజ ఎక్కే ప్రయత్నం చేసింది. ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో ఆర్టీసీ బస్సు టైర్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


విఠలేశ్వర స్వామి శోభయాత్రలో పాల్గొన్న నిర్వాహకులు

## విఠలేశ్వర స్వామి చక్రస్నానంతో ముగిసిన వేడుకలు

**బేగంబజార్, జూలై 14 ప్రభాతవార్త:** జంగల్ విఠోభా దేవాలయంలో విఠలేశ్వర, రుక్మిణిబాయ్ చక్రస్నానం, పల్లకి సేవా కార్యక్రమాలతో వేడుకలు అంగరంగ వైభవంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, కార్పొరేటర్ గొంటి శంకర్‌యాదవ్, అధ్యక్షుడు వి.కిషన్‌యాదవ్ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పి.మాణిక్‌రావు, ఉపాధ్యక్షులు, పూజారి రాజుమహరాజ్, కోశాధికారి వి.పాండుయాదవ్,బోయిని వెంకటేష్‌యాదవ్, వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఇమ్లీబన్‌స్టేషన్ వరకు పల్లకి సేవా శోభయాత్రను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

## వైభవంగా అమ్మవారి బోనాల ఉత్సవాలు

**అఫ్జల్‌గంజ్, జూలై 14 ప్రభాతవార్త:** బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఉస్మాన్‌గంజ్ ప్రధాన రహదారి అనుకుని ఉన్న అమ్మవారి దేవాలయంలో వైభవంగా అమ్మవారి బోనాలు తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఫ్లోర్‌లీడర్ కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్ అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్‌ను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సెట్విన్ డైరెక్టర్ ఎస్.ధన్‌రాజ్‌మాదిగ, అశోక్, రాజు, కట్టప్ప తదితరులు పాల్గొన్ని పూజలు చేశారు. నిర్వాహకులు గాల వినయ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి కృషిచేయాలి


హన్మంత్‌రెడ్డిని కలిసిన లేబర్ సెల్ నూతన కార్యవర్గ సభ్యులు

**పేట్‌బషీరాబాద్, జూలై 14, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిలను సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టిపిసిసి లేబర్ సెల్ అధ్యక్షులు కాందాడి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతన లేబర్ సెల్ కార్యవర్గ సభ్యులు లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి దువ్వారి తేజశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్లు చెవిటి శ్రీనివాస్, కంచగారు దుర్గయ్య కొంపల్లి మున్సిపాలిటి లేబర్ సెల్ ప్రెసిడెంట్ దండు నరేంద్ర రాజులు కలిశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలంగౌడ్, కొలన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమానికై కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లేబర్ సెల్ అధ్యక్షులు కావలి గోపాల్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు, కమ్మరి భాస్కర్ పాల్గొన్నారు.

## నకిలీ ఉత్పత్తులు విక్రయిస్తున్నవారిని అరెస్టు చేసిన పోలీసులు



సమావేశంలో మాట్లాడుతున్న మనోజ్‌గుప్తా

**సైఫాబాద్, జూలై 14 ప్రభాతవార్త:** ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న తమ సంస్థకు చెడ్డ పేరు తెచ్చుందుకు నకిలీ ఉత్పత్తులు విక్రయిస్తున్నవారిని విజయవాడ పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు పంపారని హైదరాబాద్‌కు చెందిన పవర్ టెక్ టూల్స్ సంస్థ డైరెక్టర్ మనోజ్‌గుప్తా తెలిపారు. లక్షల రూపాయల విలువగల నకిలి ఉత్పత్తులను తయారు చేసి విక్రయిస్తూ తమ సంస్థకు చెడ్డపేరు తెస్తూ నిరుద్యోగులకు అన్యాయం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. సోమవారం ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ సంస్థ ప్రతినిధి ఆనంద్ అగర్వాల్, మార్కెటింగ్ మేనేజర్ శివశంకర్‌తో కలిసి మనోజ్‌గుప్తా మాట్లాడుతూ తమ సంస్థ ఐరన్, ఉడ్‌కును కట్ చేసే బెడ్లును ఉత్పత్తి చేస్తూ, ఆంధ్ర, తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాలలో విక్రయిం కొనసాగిస్తున్నదని చెప్పారు. కాగా తమ సంస్థ పేరు మీద విజయవాడలోని విజయశ్రీ టూల్స్ సంస్థ నకిలీ ఉత్పత్తులను తయారు చేసి విక్రయిస్తున్నదని ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న తాము విజయవాడలోని 1వ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని, పోలీసులు ఆ సంస్థపై దాడి చేసి సుమారు 25 నుంచి 30 లక్షల రూపాయల వరకు విలువగల నకిలీ ఉత్పత్తులను పట్టుకోవడం జరిగిందన్నారు. పోలీసులు ఆ సంస్థ ప్రతినిధులైన సందీప్‌కుమార్‌జైన్, యోగేష్‌కుమార్ జైన్‌ను ఈ నెల 10వ తేదీన అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు.

## ఘనంగా బోనాల జాతర, రంగం


గండి మైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు

**కంటోన్మెంట్, జూలై 14 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, రెజిమెంటల్ బజార్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీగండి మైసమ్మ దేవాలయంలో బోనాలు, పోతరాజుల విన్యాసం, రంగం(భవిష్యవాని) వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో శ్రీగండి మైసమ్మ ఆలయ ఫౌండర్ ట్రస్టీలు అడపల్లి బాబురావ్, ముదిరాజ్, నీలంకర్ ముదిరాజ్, కాంగ్రెస్ నేతలు అల్లాడి గౌరి శంకర్,నందికంటి రవి, కె.శ్రీనివాస్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నర్సింహ్మ ముదిరాజ్, వీరేశ్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు శాలువాలు కప్పిపూల మాలలతో ఘనంగా సత్కరించారు.

## అప్సర్‌కు డా. సినారె సాహితీ పురస్కారం

**నాంపల్లి, జూలై 14 ప్రభాతవార్త :** ప్రముఖ కవి, విమర్శకుడు డా. అప్సర్‌కు 2025 సంవత్సరానికిగాను డా. సి.నారాయణరెడ్డి సాహితీ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్ణయించింది. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో ఈనెల 26 రాత్రి జరిగే డా. సినారె 94వ జయంత్యుత్సవంలో పురస్కారం అందజేయనున్నట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పురస్కారం కింద రూ.25 వేలనగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, శాలువాతో ఘనంగా సత్కరిస్తారని చెప్పారు. తెలంగాణలోని ఖమ్మం జిల్లాకు చెందిన అప్సర్ 1980 నుండి రచనలు చేస్తున్నారని, ఇవాళ, వలస, ఊరిచివర, ఇంకోవైపు, యుద్ధం మధ్యలో నువ్వు మొదలైన కవితా సంపుటాలను, ఆధునికత-అత్యాధునికత మొదలైన విమర్శా గ్రంథాలను వెలువరించినట్లు పేర్కొన్నారు. అప్సర్ అనేక ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్నారని తెలిపారు. ప్రస్తుతం అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాలో దక్షిణాసియావిభాగం అధ్యాపకుడుగా సేవలందిస్తున్నట్లు వెల్లడించారు.

# కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే


రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్2, దేవేందర్‌నగర్, బతుకమ్మ బండలో పర్యటిస్తున్న శ్రీశైలంగౌడ్

**జీడిమెట్ల, జూలై 14, ప్రభాతవార్త:** ప్రజావసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 125 గాజులరామారం డివిజన్‌లోని రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్ 2, దేవేందర్ నగర్, బతుకమ్మ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం సీసీ రోడ్డు నిర్మాణానికి సహకరించిన కూన శ్రీశైలంగౌడ్‌కు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో సత్కారించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, సాయిప్రసాద్, మురళి, లక్ష్మయ్య, పుల్లమ్మ, జహంగీర్, మహేష్,ధర్మారావు, రమేష్, శ్రీనివాస్‌రావు, మల్లేశ్, లోకనాథం, సురేష్, మహేష్, జగన్నాథం, లక్ష్మణ్ రావు, రఘుపతి, రాము, సతీష్, మన్మధరావు, అప్పన్న, శివప్పా, రెడ్డి, యాదగిరి, ఏజాజ్, భాస్కర్, బురాన్, ఎల్లారెడ్డి, గొలుసుల రమేష్, సంగయ్య, నరేందర్ హనీఫా ఫాతిమా, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కల్లు నిషేధానికి కుట్రలు పన్నుతున్న రాష్ట్ర ప్రభుత్వం

## గౌడ్ సంఘాల నాయకులు


సమావేశంలో ఐక్యత చాటుతున్న కల్లు గీత సంఘాల నాయకులు, కార్మికులు

**సైఫాబాద్, జూలై 14 ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతిలో భాగమైన కల్లును నిషేధించే కుట్రలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నదని పలువురు గౌడ్ సంఘాల నాయకులు ఆరోపించారు. కల్లు గీత వృత్తిపై లక్షలాది మంది ఆధారపడి జీవిస్తున్నారని, వారి ఉపాధికి హాని కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ గౌడ్ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఛైర్మన్ బాలగొని బాలరాజు గౌడ్, వివిధ గౌడ సంఘాల నాయకులు అయిలి వెంకన్నగౌడ్, యెలికట్టి విజయ్‌కుమార్‌గౌడ్, ఎస్. దుర్గయ్యగౌడ్,అంబాల నారాయణగౌడ్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి చేతనైతే లిక్కర్ మాఫియాను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కుకట్‌పల్లిలోని కల్లు దుకాణంలో 9 మంది చనిపోవడానికి లిక్కర్ మాఫియా కారణమని, దీని వెనుక కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ కుట్రపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లిక్కర్ అమ్మకాలను పెంచడం కోసం కొంత మంది కుట్ర చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. కల్లు గీత వృత్తిపై దుష్ప్రచారం తగదన్నారు.

రాష్ట్రంలో కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు భయభ్రాంతులకు గురిచేస్తున్నా యని, వారంరోజుల నుంచి అధికారులు దాడులు చేస్తూ కార్మికుల జీవనోపాధిని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ఒక్క కుకట్‌పల్లిలో జరిగిన సంఘ టనకు రాష్ట్రంలోని మొత్తం కల్లు దుకాణాలపై అపాదించడం సమంజసం కాదన్నారు.


అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## అమ్మవారి ఆలయంలో మంత్రి పూజలు

**కంటోన్మెంట్, జూలై 14 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ బోయిన్‌పల్లి మార్కెట్‌లోని శ్రీ అమ్మవారి ఆలయంలో ఆదివారం రాత్రి జరిగిన బోనాల వేడుకలకు మంత్రి పొన్నం ప్రభాకర్, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు ఆర్. ఆనంద్ బాబు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి నేత ఎం.నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## బోనాల వేడుకల్లో పాల్గొన్న కొంతం దీపిక


కుమ్మరిగౌడ ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక

**అడ్డగుట్ట, జూలై 14 ప్రభాతవార్త:** లష్కర్ బోనాల వేడుకలను పురస్కరించుకొని ఆదివారం రాత్రి సికింద్రాబాద్ స్టేషన్ 31 బస్టాప్ వద్ద ఉన్న ముత్యాలమ్మ దేవాలయం, రెజిమెంటల్ బజార్ పరిసర ప్రాంతాల్లోని పలు అమ్మవారి దేవాలయంల్లో జరిగిన బోనాల వేడుకల్లో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రశాంత్, హరి, గణేష్, రాహుల్ యాదవ్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కార్ భారతి జిల్లా సమితి అధ్యక్షుడిగా బోగిరెడ్డి శ్రీనివాస్

**యూసుఫ్‌గూడ, జూలై 14, ప్రభాతవార్త :** సంస్కార్ భారతి కూకట్‌పల్లి జిల్లా సమితి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వార్దరేవు శివాజి, కూకట్‌పల్లి నూతన జిల్లా అధ్యక్షునిగా బోగిరెడ్డి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ నిర్మలావిశ్వేశ్వర్‌రావులను ప్రకటించారు. అదేవిధంగా 23 మంది కార్యవర్గ సభ్యులను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గురుపౌర్ణమి వ్యాస మహర్షిని స్మరిస్తూ నటరాజ పూజ నిర్వహించారు. ప్రముఖ సితార్ విద్వాంసులు కె.నంద్‌కుమార్, ప్రముఖ సినీ రచయిత ఆకెల శివప్రసాద్‌ను సత్కరించటం జరిగింది. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కార్యదర్శి భవాని, వేమూరి శ్రీధర్, చాణక్య, స్వాతి, ఉమాదేవి, విజయ తదితరులు పాల్గొన్నారు.


కంటోన్మెంట్‌బోర్డు సిఈఓ మధుకర్‌నాయక్‌తో భేటీ అయినా శ్రీగణేష్

### రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన రూ.3.3 కోట్ల నిధులను

## కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి కేటాయించాలి : ఎమ్మెల్యే

**కంటోన్మెంట్, జూలై 14 ప్రభాతవార్త:** ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన 303.62 కోట్ల రూపాయలను కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల అభివృద్ధికి ఖర్చు పెట్టాలని ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ సూచిం చారు.సోమవారం బోర్డు సిఈఓ మధుకర్‌నాయక్‌తో బేటీ అయి పలు సమస్య లతో చర్చించారు. ముఖ్యంగా మర్రి రామ్‌రెడ్డి కాలనీలో ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరద నీటి ప్రవాహానికి, రోడ్ల విస్తరణ పనులు, ముంపు ప్రాంతా లకు విముక్తి కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మడ్‌పోర్ట్ ప్లే గ్రౌండ్‌ను స్పోర్ట్ కా ంప్లెక్స్‌నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కంటో న్మెంట్‌కు ప్రత్యేక నిధుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు, అభివృద్ధి పనుల విషయంలో కోర్టు బోర్డు ఎన్.ఓసీ విధానాన్ని సడలించాల న్నారు. నియోజకవర్గంలో వెటర్నరి ఆసుపత్రినిఏర్పాటు చేయాలన్నారు.

## జిహెచ్‌ఎంసి పిఆర్‌ఓగా మామిండ్ల దశరథం బాధ్యతలు



బాధ్యతలు స్వీరించిన అనంతరం కమిషనర్ కర్ణన్‌తో పిఆర్‌వో దశరథం

**హైదరాబాద్, జూలై 14,ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంపి పిఆర్‌ఓగా మామిండ్ల దశరథం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు కమిషనర్ ఆర్.వి కర్ణన్‌ను సిపిఆర్‌వో మహమ్మద్ ముర్తుజా తోకలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా సమాచార,పౌర సంబంధాల శాఖ హెడ్ ఆఫీస్‌లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న మామిండ్ల దశరథంను ఇటీవలే జిహెచ్‌ఎంసి పిఆర్‌ఓగా డిప్యూటేషన్ పై నియమిస్తూ ఆశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో కామారెడ్డి, జగిత్యాల, సిరిసిల్ల, సిద్దిపేట, కరీంనగర్ జిల్లా పౌర సంబంధాల అధికారిగా, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ పిఆర్ఓగా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పిఆర్‌ఓగా విధులు నిర్వర్తించారు.

# రేపటి బహుజనోద్యమ గీతం “బహుజనగణమన ”

## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



పుస్తకావిష్కరణ చేస్తున్న దత్తాత్రేయ, జాజుల, సంగిశెట్టి, చిరంజవులు, గౌరీశంకర్ తదితరులు

**హైదరాబాద్, జూలై 14,ప్రభాతవార్త:** సమాజం సమతుల్యంగా ఉండాలంటే అందరికీ సమాన హక్కులు ఉండాలన్న దార్శనిక ఆలోచనలతో బహుజనగణమన దీర్ఘకావ్యం వెలువడిరదని ఇది రేపటి బహుజనోద్యమ గీతం అవుతుందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జూలూరు గౌరీశంకర్ రచన “బహుజనగణమన” పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ సామాజిక న్యాయం అత్యవసరమైనదని అది అమలు జరిగేటట్లు చూడాలని ప్రభుత్వాలకు సూచించారు. సామాజిక సమస్యలకు పరిష్కారం దొరకకపోతే దేశమే అల్లకల్లోలమవుతుందన్నారు. ఆర్థిక అసమానతల కంటే సామాజిక అసమానతలు అత్యంత ప్రమాదకరమన్నారు. ఓబీసీ పార్లమెంట్ కమిటీచైర్మన్‌గా తనను ఎంపికచేస్తే తనకు మంత్రి పదవి కంటే ఇదే గొప్పదని ప్రధాని మోడీకి చెప్పానని గుర్తుచేసుకున్నారు.ఎస్‌సి,ఎస్‌టి పార్లమెంటు కమిటీకి ఇచ్చిన రాజ్యాంగబద్ధమైన అధికారాలను బీసీలకు కూడా ఇవ్వాలని కోరుతూ తానిచ్చిన నివేదిక సూచనలను మోడీ 3 రోజుల్లో అంగీకరించారన్నారు. బీసీలకు సామాజిక న్యాయం జరిగినపుడే అది బీసీ రాజ్యాధికారానికి దారి అవుతుందన్నారు. బీసీలు ఐకమత్యంగా నిలవటమే ఇపుడు తక్షణ అవసరమని, ఎవరిదారిన వారుపోతే ఐక్యత చీలిపోతుందన్న ఆందోళన వ్యక్తం చేశారు. తరతరాల బీసీల ఆకాంక్షలను నెరవేస్తూ బీసీ జనగణనను ప్రధాని మోడీ చేపట్టారని, దీనివల్ల బీసీల రాజ్యాధికారానికి దారుల ఏర్పడతాయన్నారు.

ఈ పుస్తకావిష్కరణ సభకు అల్లం నారాయణ అధ్యక్షత వహించగా రిటైర్డ్ జడ్జ్ జస్టిస్ చంద్రకుమార్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, ప్రముఖ రచయిత్రి జ్వలిత, చరిత్రకారుడు, రిటైర్డ్ ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ తిరుమలి, ప్రముఖ సాహిత్య విమర్శకులు సంగిశెట్టి శ్రీనివాస్, హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ కార్యదర్శి రవికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## కోటపల్లి ప్రాజెక్టుకి ఇక మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి నిధులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గానికి సీఎం ప్రాధాన్యత ఇచ్చారు. నిధుల కోసం స్పీకర్‌తో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కూడా ప్రయత్నాలు చేసి సఫలీకృతులైనారు. ప్రస్తుతం మంజూరు చేసిన నిధులతో ప్రాజెక్టు ఎత్తు పెంచడం లేదని అధికారులు తెలిపారు. ప్రాజెక్టు కుడి, ఎడమ, బేబీ కాల్వల ఆధునీకరణ చేపట్టనున్నారు. సుమారు ఇరవై ఏండ్లుగా కాల్వలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. ఆయకట్టు చివరి భూముల వరకూ నీరు అందడం లేదు. పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు పెరిగాయి. మూడు కాల్వలతో పాటు అలుగు, కట్ట మరమ్మతు పనులూ చేపట్టనున్నారు. ప్రాజెక్టు కాల్వల పొడవు దాదాపు 50 కిలోమీటర్ల వరకు ఉంటాయి. ధారూరు, పెద్దేముల్, కోటపల్లి మండలాల్లోని 20 గ్రామాల పంటపొలాలు సస్యశ్యామలం చేసే దిశగా అడుగులు పడనున్నాయి. త్వరలో టెండర్ల ప్రక్రియ, రెండేళ్లలో ఆధునికీకరణ పనులు పూర్తి చేస్తామని ఇరిగేషన్ శాఖ డీఈ రామ్ తెలిపారు.

## రాష్ట్రానికి పది ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్పత్తి కోసం గోద్రేజ్ కంపెనీతో ఒప్పందం చేసినట్లు గుర్తుచేశారని, వచ్చే నెలలోనే సీఎం చేతులమీదుగా సిద్దిపేట జిల్లాలో ఆయిల్ పామ్ విత్తనాలతో పామాయిల్ తయారు చేసే కంపెనీని ప్రారంభిస్తునానన్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాలో 10 ప్యాక్టరీలు ఏర్పాటు చేయన్నుట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం అల్వాల గ్రామంలో కూడా ఆయిల్ పామ్ ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే ఎకరాకు రూ.51 వేలు రైతులకు అందిస్తుందన్నారు. రాష్ట్రంలో 2లక్షల 83వేల మంది రైతులకు రూ.22 వేల కోట్ల రూపాయల రుణమాపి చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. పామ్ ఆయిల్ దిగుమతి సుంకంపై దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయశాఖ మంత్రులందరు కలిసి ప్రధానమంత్రికి వినతి పత్రం ఇచ్చేందుకు నిర్ణయించామన్నారు. దిగుమతి సుంకం పెంచితే దేశంలో ఆయిల్ పామ్ పండించే రైతులకు మంచి గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. గుడిమల్కాపూర్ మార్కెట్ ను ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో అజీజ్ నగర్ రెవెన్యూలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ యాస్మిన్ బాషా, జాయింట్ డైరెక్టర్ సంగీతలక్ష్మి, జిల్లా వ్యవసాయాధికారి ఉషా, డిహెచ్‌ఎస్‌ఈవో సురేష్, ఆర్డీవో చంద్రకళ, వాల్యు ఆయిల్ మేనేజింగ్ డైరెక్టర్ రామకృష్ణ, కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు చింపుల సత్యానారాయణరెడ్డి, సర్దార్ నగర్ ఏఎంసీ చైర్మన్లు పెంటయ్యగౌడ్, పీసరి సురేందర్ రెడ్డి, హెచ్ ఓ కీర్తికృష్ణ, తహసీల్దార్ అన్వర్, ఎంపిడివో ఆపర్ణ, గుడిమల్కాపూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి తరహాలో పాంబండకు సోకు

(మొదటి పేజీ తరువాయి)

ఆవాసము ఏర్పాటు చేసిన వారమవుతామన్నారు. ధామ గుండం ప్రాజెక్టు ఏర్పాటు వల్ల దేశ రక్షణలో పరిగి నియోజకవర్గ ప్రాంతం ఒక భాగమైనందుకు మీరు అదృష్టవంతులని ఈ సందర్భంగా ఆమె అన్నారు. నిరుపేదలకు భూములు ఇండ్లు ఇవ్వడం బ్యాంకుల ు జాతీయం చేసి రుణాలు ఇప్పించడం చేస్తున్నామన్నారు. చిన్నచిన్న తండాలలో సైతం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం కోసం ఏదైనా ప్రభుత్వ భూమి ఉంటే మంజూరు చేయించాలని అదనపు కలెక్టర్‌ను కోరారు. నిరుపేదలు, కూలీలకు ప్రతి ఒక్కరికి 200 యూనిట్ల కరెంటు, 500 కే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ తదితర సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఆలయంలో కళ్యాణ మండపం, అన్నదాన సత్రం, రూప్ వే ఏర్పాటు చేస్తే గుడికి వచ్చే భక్తులకు అనుకూలంగా ఉంటుందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్య నాయక్, దేవాలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, ఈవో బాల నరసయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసని భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, తహసీల్దార్ మోహన్ చక్రవర్తి, అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, పరిగి తహసీల్దార్ వెంకటేశ్వరి, డీఎస్పీ శ్రీనివాస్, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మోత్కూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

(మొదటి పేజీ తరువాయి)

రత్నాకర్ గుడిపాటి, పోలిరెడ్డి, శివకుమార్, తో పాటు పలువురు కలిసి ఓ వ్యక్తి రోడ్డు కబ్జా చేసిన విషయంపై జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. తూంకుంటలోని సర్వేనెంబర్లు 286,332లలో 8ఎకరాల 4గుంటల భూమిలో 2017లో వెంచర్ చేశారని, ఈ వెంచర్‌లో 133ప్లాట్లు చేసి విక్రయించారని, దీనిలో కొంత మంది ప్రభుత్వ అనమతుల పొంది ఇండ్లను నిర్మించుకోవటం జరిగిందని, కాలనీవాసులు అందరు కలిసి రెడ్డి అసోసియేషన్ పేరిట సొసైటీని ఏర్పాటు చేసుకోవటం జరిగిందన్నారు. దీంతో భూయజమానులు, వెంచర్ నిర్వాహకుల మధ్య వివాదం ఉండి ఏడు సంవత్సరాల తరువాత వెలికి తెచ్చినట్లు కాలనీవాసులు కమిటీ సభ్యులు రత్నాకర్ గుడిపాటి, మరికొందరు పేర్కొన్నారు. అప్పట్లో లే అవుట్‌లో రోడ్డుగా చూపిన స్థలాన్ని గూడురు సత్తిరెడ్డి అనే వ్యక్తి పెన్సింగ్ వేసి ఆ రోడ్డుపైన బోరు వేసి చెట్లను పెంచుతున్నట్లు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై కాలనీవాసులకు అనుకూలంగ కోర్టు తీర్పును కూడ ఇచ్చిందని కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆక్రమణదారు మాత్రం రోడ్డు కబ్జాను వదలటం లేదని తన ఆదీనంలోనే ఉంచుకున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై కాలనీవాసులు కలిసి శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ లోనూ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెంటనే రోడ్డును కబ్జా చేసిన సత్తిరెడ్డిపై చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని రోడ్డు సమస్యను పరిష్కరించాలని ఆ కాలనీవాసులు సొసైటీ సభ్యులు కలిసి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి కోరారు. కాలనీవాసులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కలిసి కోరటం జరిగిందన్నారు. దీనికి స్పందించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు వారు పేర్కొన్నారు.

## ప్రజలకు నమ్మకం కలిగేలా పనిచేయండి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ జిల్లా ప్రజలు ఎంతో వ్యయ ప్రయాసాలకు ఓర్చి కలెక్టరేట్‌కు వచ్చి ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకుంటారన్నారు. సమస్యలను అధికారులు పరిష్కరిస్తారన్న నమ్మకం కలగాలని అన్నారు. అధికారులు బాధ్యత వహించి వాటిని పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం లేకుండ చర్యలు చేపట్టాలన్నారు. తిరస్కరించే దరఖాస్తులకు కూడ కారణాలను తెలియజేయాలని అన్నారు. దరఖాస్తులపై తీసుకున్న చర్యలను కూడ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పనులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

మలిపెద్ది సుధీర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అంబేద్కర్ నగర్, కొండాపూర్, గుంటిగూడెంలో సోమవారం వారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులతో కలిసి వారు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా లబ్ధిదారులు విచ్చేసిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులకు శాలువాలు కప్పి మిఠాయిలు తినిపించారు. ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు రూ. 5 లక్షలతో ఇళ్లు కట్టించి ఇవ్వడమే ధ్యేయంగా పనిచేస్తుందని వారు తెలిపారు. లబ్ధిదారులకు సంబంధించిన వివరాలు సకాలంలో ఆన్‌లైన్ చేయించి ఇంటి నిర్మాణ పనులు చేయించేలా ఇందిరమ్మ కమిటీ సభ్యులు చొరవ చూపాలని సూచించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల యాదవ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరక్టర్ చిల్కూరి మచ్చేందర్‌రెడ్డి, కీసరగుట్ట డైరక్టర్లు సగ్గు అనిత తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య కరుణించయ్య

### వర్షం కోసం శివలింగానికి అభిషేకం



**నందిగామ జూలై 14 ప్రభాతవార్త** :నందిగామ మండలం వెంకమ్మగూడ శివారులో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం వర్షం కురిపించమని అభిషేక ప్రియుడు శివయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. తాగునీటికి, సాగునీటికి మంచినీళ్ల దొరకగా అల్లాడుతున్నామని, శివయ్య కరుణించి వరుణ దేవుని వర్షాలు కురిపించమని మల్లికార్జున స్వామిని వేడుకున్నారు. మల్లికార్జున స్వామి దేవాలయ ప్రత్యేక పూజారి సోమేశ్వర్ పంతులు ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో వెంకమ్మగూడ మాజీ సర్పంచ్ బుయ్యని రజనీత వీరేందర్ గౌడ్, చేగూరు సింగల్ విండో చైర్మెన్ అశోక్, స్వాములయ్య, మోముల శేఖర్ పంతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### పురాతన ఆభరాలు లభ్యం

**మర్పల్లి జులై14ప్రభాతవార్త**: మర్పల్లి మండలంలోని బుచన్‌పల్లి గ్రామానికి చెందినలక్ష్మీపురం జనార్ధన్‌రెడ్డి ఇల్లు కట్టడానికి తన పురాతనమైన ఇల్లును శనివారంనాడుకూల్చడంతోపురాతనమైనవెండిఆభరణాలు లభ్య మైనాయి. వెండిఆభరణాలు లభ్యమైనట్టు పోలీసులకు సమాచారం అందడంతో మర్పల్లి ఎస్‌ఐగఫర్‌వెల్లి ఆభరణాలనుస్వాధీనం చేసుకున్నారు. వెండి ఆభరణాలు కిలోరెండువందల 30గ్రాములు ఉన్నాట్లు ఎస్‌ఐ తెలిపారు. వాటిని మర్పల్లి తాసిల్దార్ పురుషోత్తంకు అప్పగించినట్టు వారు తెలిపారు.

### కస్తూరిబా హాస్టల్‌ఎదుటవిద్యార్థినుల ధర్నా



**మర్పల్లి జలై 14 ప్రభాతవార్త :** మర్పల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా బాల బాలికల వసతి గృహంలో అన్నంలో పురుగులు వస్తున్నాయని మేనోప్రకారం భోజనం ఇవ్వడంలేదని ఈవార్డెన్ మాకొద్దని విద్యార్థినిలు ధర్నా చేయడంతో మండల ప్రత్యేక అధికారి కృష్ణమోహన్,తాసిల్దార్ పురుషోత్తం,ఎంపిడిఒరాజమల్లయ్య,ఎంఇఒఅంజయ్యలుకస్తూరిబా వసతిగృహాన్నిసందర్శించివిద్యార్థులసమస్యలనుఅడిగితెలుసుకున్నారు. ముందు ముందుఇలాంటివిజరుగకుండా చూసుకుంటా మని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేవిధంగాచర్యలు తీసుకుంటామని విద్యార్థులను వారు సముదాయించారు.

### గ్రామాల్లో గ్రామ కమిటీలు,మండల అధ్యక్షులు



**దోమ,జులై14ప్రభాతవార్త**:మండలపరిదిలోనిఅన్నిగ్రామాలలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటిలనుఎన్నుకోవడం జరుగుతుందని దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్‌రెడ్డి అన్నారు.సోమవారం నాడు దోమ మండల పరిదిలోని మల్లేపల్లి,బట్లచందారం గ్రామాలలో గ్రామ కమిటిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్‌ప్రభుత్వంఅదికారంలోకిరాగానేమహిళలకు ఉచితబస్సు,ఉచిత కరెంట్,రైతులకు రుణమాఫీ,ఇళ్లులేని వారికి ఇందిరమ్మ ఇండ్లు,కూలీలకునగదుబదిలీరూపాయలు అందించడము జరిగిందని అన్నివర్గాల ప్రజలకుమేలుజరిగిందనితెలిపారు.ఈ సందర్భముగా మల్లేపల్లి గ్రామములోఅధ్యక్షులుగా బి.శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బి. రాంచంద్రయ్య, ప్రదానకార్యదర్శిగాపి.శ్రీనివాస్,కార్యదర్శిగాటి.సంతోష్,కోశాదికారిగా డి.రామయ్య, సోషల్‌మీడియా కన్వీనర్‌గా విస్లావత్ రమేశ్, బట్లచందారం గ్రామములోఅధ్యక్షులుగాయం.వెంకట్‌రాములు,ఉపాధ్యక్షులు గాపాండునాయక్, ప్రదానకార్యదర్శిగా సూరారంరాములు,కార్యదర్శిగా వార్లవెంకటేశ్, కోశాదికారిగా గొల్లతిమ్మప్ప, సోషల్‌మీడియాకన్వీనర్‌గా నిమ్మలి చిట్టయ్య,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పిఏసిఎస్ చైర్మెన్ ఆగిరాల యాదవరెడ్డి,మండల వర్కింగ్ ప్రసిడెంట్ పరిగి మార్కెట్‌కమిటి డైరెక్టర్ శాంత్‌కుమార్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాఘవేందర్‌రెడ్డి, బంగ్లయాదయ్యగౌడ్,జిల్లా అధికార ప్రతినిది రమేశ్‌గౌడ్,పరిగి మార్కెట్ కమిటి డైరెక్టర్ బద్రి తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**షాబాద్,జూలై 16, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీనవర్గాలకుసమ న్యాయం జరుగు తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలెయాదయ్యఅన్నారు. సోమవారంపైతాబాద్ గ్రామానికి చెంచిన బీఆర్ఎస్ నేతలు 50 మంది ఎమ్మెల్యే కాలెయాదయ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదనరెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు దశలవారిగా అమలు చేస్తుంద న్నారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, మహిళలకు ఉచిత బస్సు, గృ హలక్ష్మీ క్రింద 200 యూనిట్ల విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఉదన్నారు. తెలంగాణ అభివృద్ధికి సీఎం రేవెంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలకు సన్నద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైన్మెర్మన్ కావలి చంద్రశేఖర్,మాజీ సర్పంచులు జనార్ధన్రెడ్డి, లింగం, నాయకులు బాజామియా సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్రెడ్డి, పార్టీలో చేరినవారు ఉన్నారు .

### హస్నాబాద్‌లో యువకుడి ఆత్మహత్య

**కొడంగల్,జులై14ప్రభాతవార్త**:తల్లిదండ్రులుమందలించారని మనస్తాపంతో ఒయువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని హస్నాబాద్‌లో చోటు చేసుకుంది.ఎస్సై జీవీ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన చాకలినవీన్(23)కుటుంబవ్యవహారాలు ఏమాత్రం పట్టించు కోకుండా జల్సాగా తిరుగుతున్నావని తల్లిదండ్రులు మందలించారు.దీంతో మనస్తాపానికి గురైన నవీన్ పొలం వద్దకు వెళ్ళి చెట్టుకు ఉరివేసుకున్నాడు.సంఘటనపై మృతుడి తండ్రి బసవప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

### తీన్మార్ మల్లన్నపై దాడికి పాల్పడడం సరికాదు

**కొడంగల్,జులై 14ప్రభాతవార్త**బిసిల రిజర్వేషన్‌లపై మాట్లాడుతూ బీసీల ఎదుగుదలకు ప్రయత్నిస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడికి పాల్పడడం సరికాదని మున్నూర్‌కాపు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య అన్నారు.సోమవారం ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితకు సంభందించిన కొందరు వ్యక్తులు మల్లన్నపై దాడి చేయడంతో పాటు ఆతడి న్యూస్ చానల్ కార్యాలయం ధ్వంసం చేయడం సరికాదని అన్నారు.దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో మున్నూర్ కాపు సంఘం మండల అధ్యక్షులు బాకారం చంద్రశేఖర్,ప్రధన కార్యదర్శి బాకారం మల్లయ్య,కోషాధికారి కానుకుర్తి నర్సి రెడ్డి,ఉపాధ్యక్షులు అర్గె ఓంప్రకాష్, సిరుసని శ్యాంసుందర్,బిచ్చప్ప,కానుకుర్తి రమేష్,అర్గె అనంత ప్రసాద్,బొంకూర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దశలవారీగా ఆలయాల అభివృద్ధికి కృషి



-పచ్చని తెలంగాణ లక్ష్యంగా వన మహోత్సవం
-మంత్రి కొండ సురేఖ

**పరిగి రూరల్,జులై 14, ప్రభాతవార్త**: దశలవారిగా ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం పరిగి పట్టణంలోని శ్రీనివాస నగర్ కాలనీలో అటవీశాఖ అధికారులు నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు అధికారులతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రికొండాసురేఖ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పంపొందించేలా పచ్చని మొక్కలు పెంచి ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. సరైన సమయంలో వర్షాలు పడాలన్న వాతావరణం సమతుల్యం ఉండాలన్న చెట్లను కాపాడాలన్నారు. ప్రభుత్వం ఇంటింటికీ మొక్కల పెంపకం కార్యక్రమం చేపడుతుందని మొక్కలు నాటడంతో పాటు కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిగి పట్టణంలో బోనాల పండుగ ను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని,రాష్ట్ర శ్రేయస్సు కోసం ప్రత్యేకంగా హారతులు సమర్పించారు. అనంతరం పరిగి పట్టణంలోని బహర్ పేట్ ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే నిధులు రూ.5 లక్షలతో పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి, బిసి కాలనీలో ఎమ్మెల్యే నిధులు రూ.5 లక్షలతో మైసమ్మ తల్లి గుడి నిర్మాణానికి, ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే నిధులు రూ.5 లక్షలతో శ్రీ సీతారామాలయ కళ్యాణ మండపం నిర్మాణానికి మంత్రి, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖమాట్లాడుతూ, ఆలయాల అభివృద్ధి కోసం దశలవారీగా కార్యాచరణ చేపడతామని ఆలయాల సౌందర్య వృద్ధి, సౌకర్యాల పెంపునకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో పరిగి నియోజకవర్గంలోని 8 ఆలయాలకు మొదటి విడతలో రూ.1.14 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం ఆధ్యాత్మిక ప్రాధాన్యత ను విస్మరించి ఆలయాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందన్నారు. గ్రామాల్లోని అనేక ఆలయాలు నిర్వహణ లేకుండా నిర్లక్ష్యంగా మిగిలిపోయాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం ఆలయాల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజల విశ్వాసానికి కేంద్ర బిందువైన ఆలయాల ు అభివృద్ధి చేయడం మన బాధ్యత అని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ లింగ నాయక్, డిఎఫ్ఓ జ్ఞానేశ్వర్, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.అయూబ్, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హ నుమంతు ముదిరాజ్, పరిగి పట్టణ ఉపాధ్యక్షులు ఎజాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగడ్డ పల్లి గోపాల్, జరుపుల శ్రీనివాస్,చిన్న నర్సింలు,దండు అశోక్ పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న కాంగ్రెస్ సర్కార్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపిపి ఏం శివ శంకర్ గౌడ్

**బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై హర్షం నందిగామ జూలై 14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసేలా క్యాబినెట్ ఆమోదించడం హర్షనీయమని, ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీని నిలుపుకుందని ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్ స్పష్టం చేశారు. సోమవారం నందిగామ మండల కేంద్రంలో నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ బీసీలకు పెద్దపీట వేయడం ఒక విప్లవాత్మక నిర్ణయం అన్నారు. ఈ చారిత్రక నిర్ణయాన్ని అమలుపరిచేందుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , మంత్రులు,షాద్నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి అన్న డిమాండ్ ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు ఎక్కువ శాతం మంది పోటీ చేసే అవకాశం కలుగుతుందని, తద్వారా ప్రజా సేవ చేసే అవకాశం దొరుకుతుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ ప్రభుత్వం ప్రజాదరణ పొందడం గర్వకారణం అన్నారు. ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు బురదజల్లే పనిగా పెట్టుకోవడం విడ్డూరంగాఉందన్నారు.ఈవిలేకరుల సమావేశంలో మాజీఎంపీటీసీ దేపల్లెకుమార్ గౌడ్, నర్సప్ప గూడమాజీ సర్పంచ్ కావలి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఎం అంజ్నగౌడ్, గుండాల వేణుగోపాల్, బుగ్గ శ్రవణ్, నీరటి రవీందర్, చించేటి కృష్ణ గౌడ్, జగ్గ శేఖర్, నవపేట్ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులున్నారు.

### పాఠశాలలో చికెన్ గార్డెన్ ప్రారంభం



**కొత్తూరు, ప్రభాతవార్త,జులై14 :**

:పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థులకు పౌష్టికాహారం అందిం చాలనే లక్ష్యంతో యంగ్ ఎర్త్ లీడర్స్ స్కూల్ ఎర్త్‌క్లబ్ కార్యక్రమం కింద పాలమాకుల తెలంగాణ మోడల్ స్కూల్‌లోకిచెన్‌గార్డెన్‌ను ప్రారంబి ంచారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో, కొండాలక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీ సహకారంతోనిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌కెఎల్‌టీఎస్ హెచ్‌యూ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ దండర్ రాజిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతి పాఠశాలలో ఇలాంటి గార్డెన్లు ఏర్పాటు చేస్తే విద్యార్థులు ఆరోగ్యవంతమైన ఆహారంతీసుకోవడమే కాకుండా పచ్చదనాన్ని చేర్చిన పరిసరాల్లో ఎదుగుతారని అన్నారు. సీజీఆర్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుత ఇలాంటి పాఠశాల గార్డెన్లు విద్యార్థులలో ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లను బలపరుస్తాయని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రజనీకుమారి మాట్లాడుతూ కిచెన్ గార్డెన్ ప్రారంభంతో పాఠశాల విద్యార్థులలో పర్యావరణం, ఆరోగ్యం, పౌష్టికాహారం పట్ల అవగాహన పెరిగి, వారిలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగే దిశగా ఇదిఒచిరస్మరణీయఅడుగుగానిలుస్తుందని అన్నారు. ఎస్‌కెఎల్‌టీ ఎస్‌హెచ్‌యూ ప్రతినిధులు భగవాన్, చీనా నాయక్, మహీధర, ఎఫ్‌బీవో డైరెక్టర్ పంకజ్ రెడ్డి, కోరమండల్ ఇంటర్‌నేషనల్ వైస్ ప్రసిడెంట్ జీవీ సుబ్బారెడ్డి, కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ ప్రశాంత్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**కొడంగల్ రూరల్, జూలై 14 (ప్రభాతవార్త):** బాధిత కుటుంబానికి యూత్ కాంగ్రెస్ జాతీయ కో ఆర్డినేటర్ కృష్ణంరాజు ఆర్థిక సహాయం అందించారు. కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన జుంటుపల్లి బుగ్గప్ప కుమారుడు మోహన్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆయన సోమవారం అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

### సిఎం సహాయ నిధి పేదలకు వరం

-కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవినాయక్..

**దుద్యాల్, జులై 14,ప్రభాతవార్త:**



మండలవరిధిలోనిసాగరం తండాకు చెందిన రాథోడ్ నరేష్ అనేవ్యక్తికి సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కు ను కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రవి నాయక్ పంపిణీ చేశారు. రాథోడ్ నరేష్ కు రూ. 50,000, చెక్కు ు నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి ఆదేశా నుసారం పంపిణీ చేసినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు చెందిన ఆర్థిక స్తోమత లేని బాధితుల వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గోపాల్ నాయక్, లాలు నాయక్ పాల్గొన్నారు.

### మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

**తలకొండపల్లిజులై 14,ప్రభాతవార్త:**



తలకొండవల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామానికి చెందిన మందపార్వతమ్మ అనారోగ్యానికి గురై మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంగా ఉన్న మందపార్వతమ్మసోమవారం ఉదయం ఇంటిలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ విజయ్ కుమార్ రెడ్డి మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరమర్శించారు. అనంతరం వ్యక్తిగతంగా 2000 రూపాయలు,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి 3000 రూపాయలు, గ్రామానికి చెందిన ఉదయ్ కిరణ్ 2000 రూపాయలు చొప్పున ఏడువేల రూపాయలు మృతురాలి కుటుంబసభ్యులకు అందజేశారు. మాజీ సర్పంచ్ గౌతంరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, గోపాల్, నాగయ్య, జంగయ్య వెంకటయ్య ,కృష్ణయ్య వీరయ్య, లక్ష్మయ్య, శ్రీను ,అంజయలున్నారు.

## గట్టుఇప్పలపల్లి లో వేడి పుట్టిస్తున్న రాజకీయం



జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**తలకొండపల్లి జూన్ 14, ప్రభాతవార్త:**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోనీ గట్టు ఇప్పలపల్లి గ్రామంలో రాజకీయరంగం వేడి పుట్టిస్తుంది. గత కొంతకాలంగా గ్రామంలో కాంగ్రెస్, బి ఆర్ఎస్ పార్టీల నాయకులు ఎవరికి వారే ఏదో ఒక విషయంపై గత వారం పది రోజులుగా ప్రెస్ మీట్ ల పేరుతో గ్రామంలో హడావిడి నిర్వహిస్తున్నారు. తమ గ్రామానికి తమ పార్టీ నాయకులు అభివృద్ధి చేశారని, కాదు కాదు మా పార్టీ వారే అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశారంటూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూగట్టు ఇప్పలపల్లి గ్రామంలో రాజకీయ వేడిని పుట్టిస్తున్నారు.

గత నెల జూన్ 20న గ్రామంలోని చెత్త సేకరణ ట్రాక్టర్ కు డిజిల్ లేకపోవడంతో గ్రామంలో చెత్త సేకరణను నిలుపుదల చేశారు. దీంతో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జోలం జయమ్మ వెంకటయ్య, బి ఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి లు స్పందించి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలోచెత్తసేకరణ కోసం ప్రతి గ్రామ పంచాయతీకి ఒకట్రాక్టర్‌మంజూరుచేసితడిపొడిచెత్తలనుసేకరించేవిధానంఎ ్చటించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వకుండా నిరక్ష య్లం చేస్తుందని దానివల్ల తడి పొడి చెత్తలు గ్రామం నుంచి సేకరించకపోవడంతో వర్షాకాలంలో గ్రామ ప్రజలు ఈగలు ,దోమలకు గురై రోగాల బారిన పడే అవకాశం ఉందని ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలకు వీధులగుంట తిరుగుతూ ప్రచారం చేశారు. అనంతరం బిక్షాటన ద్వారా బి ఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి గ్రామంలో నీ ప్రైవేట్ షాపులు, వ్యక్తుల వద్ద భిక్షాటన చేసి 11,350 రూపాయలు విరాళాల ద్వారా సేకరించి గ్రామంలోని కారోబార్ నరేష్ కు సేకరించిన నగదును అందజేసి యదా విధిగా ట్రాక్టర్ నడపాలని గ్రామ కార్యదర్శి అనిత, ఎంపీడీవో శ్రీకాంత్ కు కోరారు. చెత్త సేకరణ ట్రాక్టర్కు డీజిల్ పోయించి మరుసటి రోజు నుంచి యధావిధిగా చెత్త ట్రాక్టర్ను కొనసాగింపు చేశారు. ఈ విషయం మరుసటి రోజు జూన్ 21న పలు దినపత్రికలలో వార్తలు రావడంతో ఆగ్రహించిన జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. జూన్ 23న ఇట్టి విషయం విచారణ కోసం జిల్లా పంచాయతీ అధికారి వి.సురేష్ కుమార్, ఎంపిడిఓ శ్రీకాంత్,ఏం పి, ఓ, లక్పతి నాయక్ లుగట్టు ఇప్పలపల్లి గ్రామానికి చేరుకొని విచారణ చేపట్టారు. ప్రభుత్వం పంచాయతీలకు నిధులు విడుదల చేస్తున్న ఎందుకు పనులు నిలుపుదల చేస్తున్నారని, అధికారులను గ్రామస్తులను అడిగి తెలుసుకొని ఉన్నత అధికారులకు రిపోర్ట్ అందజేశారు. ఈ రిపోర్ట్ ఆధారంగా గ్రామ కార్యదర్శి అనిత నిర్లక్ష్యంగా వ్యవహరించి తమ విధులను సక్రమంగా నిర్వహించలేదని ఉద్దేశంతో ఈనెల 11న గట్టు ఇప్పలపల్లి గ్రామ కార్యదర్శి అనితను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. సోమవారం నాడు గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ నాయకులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గట్టు ఇప్పలపల్లి గ్రామ కార్యదర్శి అనితను సస్పెండ్ చేసిన ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. వినతి పత్రం అందించిన వారిలో గ్రామ మాజీ సర్పంచ్ జ్వరం జయమ్మ వెంకటయ్య, బి ఆర్ ఎస్ తలకొండపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ శిరీష కృష్ణయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు ఎదుల రాజు, నాయకులు కానుగుల జంగయ్య శరత్చంద్ర శర్మ కొండల్ కృష్ణయ్య మల్లేష్ యాదయ్య నరసింహ పురుషోత్తం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

### ఓటర్ నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలి



**కద్తాల్,జూలై 14,పభాతవార్త:** ఓటర్‌నమోదుప్రక్రియను వేగవంతం చేయాలి. కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో రైతు వేదికలో బూతు లెవల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడం పట్ల ఓటర్లు సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకుంటారని తెలిపారు. బూతులెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి అర్హత కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేయడంతోపాటు మృతి చెందిన వారి పేర్లను విధిగా తొలగించాలని అన్నారు. ఓటర్ నమోదులోబిఎల్ఓలునిర్లక్ష్యంచేయకూడదనిఓటర్‌జాబితానుపకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. తహసిల్దార్ ముంతాజ్ బేగం, రెవెన్యూ అధికారు, బిఎల్ ఓ లు పాల్గొన్నారు.

### చికిత్స పొందుతున్న వ్యక్తికి పరామర్శ

**మాడ్గుల,జూలై14,ప్రభాతవార్త**: మాడ్గుల మండలంలోని కొలుకులపల్లి గ్రామానికి చెందిన బుర్రి రాములు గత నాలుగు రోజుల క్రితం తన వ్యవసాయ పొలంలో పాముకాటుకు గురై హైదరాబాద్‌లోని ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి సోమవారం ఆయను పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్‌తో మాట్లాడి రాములు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌ను కోరారు.ఆసుపత్రిలో అయిన ఖర్చును తగ్గించాలని యజమాన్యంతో మాట్లాడారు. అనంతరం తన వ్యక్తిగత సాయం ఆయన భార్య చంద్రమ్మకు 5000 అందజేశారు.ధైర్యంగా ఉండాలని సూచించారు.

## ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి

### మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన సోలీపూర్ గ్రామ యువకులు



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జులై13:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం మున్సిపాలిటీకి కేటాయించిన 10శాతం స్థలాన్ని కొందరు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలానికి రక్షణ కల్పించాలని కోరుతూ సోలీపూర్ గ్రామస్థులు షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్ సునీతకు వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని సోలీపూర్ గ్రామంలో సర్వే నెంబర్లు 30, 31లలో బిల్డింగ్ బ్లాక్స్ వెంచర్ ఉందని, వెంచర్ చేసినప్పుడు మున్సిపల్ శాఖకు పార్కు, ఇతర నిర్వహణల నిమిత్తం 10 శాతం స్థలాన్ని కేటాయించారని,ప్రస్తుతం ఆస్థలాన్నికొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామస్థులు సింగపాగ అనిల్‌కుమార్, బాబు, సోమ్లా, రవి,సురేష్,మున్నా,కిశోర్,ప్రకాష్, నరేష్ ఉన్నారు.

### బిసిల రిజర్వేషన్లపై బిఆర్ఎస్‌కి నైతిక హక్కు లేదు



కొత్తూరు, ప్రభాతవార్త, (జులై13) : భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకురాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచేపట్టిన కుల గణన ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం చారిత్రక నిర్ణయమని కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లపై విమర్శలు చేసే బీఆర్ఎస్ నేత కవితపై తీవ్రస్థాయిలో స్పందించారు. తన తండ్రి సీఎంగా పదేళ్లు పాలించినప్పటికీ బీసీల రిజర్వేషన్లపై మౌనం పాటించారని, కానీ ఇప్పుడు తమ వైఫల్యాలను మరచి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఫోన్ ట్యాపింగ్, కార్ రేసింగ్, లిక్కర్ కేసుల్లో ఇరుక్కున్న నేతలకు బీసీ హక్కులపై మాట్లాడే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీలకు జరిగిన న్యాయం దేశవ్యాప్తంగా కలగాలని కోరారు. కేంద్రం వెంటనే కులగణన చేపట్టిన దేశవ్యాప్తంగా బీసీలకు తగిన రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్, యువజన సంఘం మండల అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్, అంబటి ప్రభాకర్, సత్తయ్య, పార్టీ మున్సిపల్ ఉపాధ్యక్షుడు బండారి భరత్ గౌడ్, చిల్కమర్రి నరసింహ్మా, నవీన్ చారి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలి

**షాబాద్, జులై 14, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క శ్రీనివాస్ గౌడ్, జడల రాజేందర్ అన్నారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు "బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలు పెడితే పెద్ద ఎత్తున ఆందో కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఓట్ల కోసం ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ప్రస్తుతం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలను మోసం చేయాలని చూస్తే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. బీసీలకు 12శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి అమలు చేయాలని. డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్వకోల్ వెంకట్యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోనమోని రమేశ్యాదవ్, కమ్మరి శ్రీనివాస్, చాంద్పోషా, గణేష్, శేఖర్, దర్శన్, రాజుగౌడ్, ముఖ్రాంఖాన్, ఇమ్రాన్, సురేశ్ గౌడ్, సత్తయ్య, సందీప్, బాల్రాజ్, సత్యం, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

### బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌పై కాంగ్రెస్ శ్రేణుల హర్షం

సిఎంకు క్షీరాభిషేకం..కార్యకర్తల భారీ ర్యాలీ

**ఘట్‌కేసర్, జూలై 14, ప్రభాతవార్త**: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతంరిజర్వేషన్లుకల్పించేందుకుఆర్డినెన్స్ చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం హర్షదాయకమని మేడ్చల్ కాంగ్రెస్ ఇంఛార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోసోమవారంఅంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకంచేశారు.మున్సిపల్‌కాంగ్రెస్‌అధ్యక్షులుమామిండ్ల ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మేడ్చల్ ఇంచార్జ్ వజ్రేశ్‌యాదవ్‌తో పాటు సహకార సంఘం చైర్మన్ సింగిరెడి రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి సీఎం రేవంత్‌రెడ్డికి పాలాభిషేకం చేస్తూ నినాదాలు చేశారు. బీసీల రిజర్వేషన్ పట్ల సీఎం రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, రాజకీయంగా ఎదిగేందుకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక ఎన్నికల్లో అమలు చేయాలని క్యాబినెట్ నిర్ణయించడం చారిత్రాత్మకమని, ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఇచ్చిన హామీకి అనుగుణంగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుందన్నారు. అంబేద్కర్ చౌరస్తానుంచి ఎదులాబాద్‌రోడ్డు మీదుగా ఇందిరమ్మలబ్దిదారులఇళ్లవరకు నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ సర్పంచులు వేముల మమతగౌడ్, నానావత్ రూప్‌సింగ్‌నాయక్, అబ్బసాని యాదగిరియాదవ్, డక్కి రమేశ్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిల్కూరి మచ్చేందర్‌రెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, కీసరగుట్ట డైరెక్టర్ సగ్గు అనిత, సామల అమరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.